RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 333 పేజీలు : 6 వెల: రూ : 2 మంగళవారం , 24- ఏప్రిల్ 2024

# వడ్లు ఎంతైనా పండించుకోండి

## : సీ ఏం రేవంత్

**సెప్టెంబర్ 17లోగా చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తా**
**ఆగస్టు15లోపు రుణమాఫీ, రైతుభరోసా**
**ఈ సారి బాసర సరస్వతిపై ఒట్టేసి చెప్తున్నా**
**మతాల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధాని**
**పార్లమెంట్ ఎన్నికలో మోదీకి బుద్ధి చెప్పండి**
**నిజామాబాద్, ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్**



నిజామాబాద్/ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి): రైతులు ఎంతైనా వరి పండించుకోవచ్చని, రూ.500 బోనస్ అదనంగా ఇచ్చి వడ్లు కొనే బాధ్యత తమ ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుత సీజన్ నుంచి కాకుండా వచ్చే పంట సీజన్‌నుంచి బోనస్ ఇచ్చి కొంటామని ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందిస్తామని బాసర సరస్వతి అమ్మవారిపై ఒట్టేసి చెప్పారు. బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17లోపు తెరిపిస్తామని కూడా రేవంత్ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం నిజామాబాద్, ఆదిలాబాద్‌లో జనజాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా పదవి ఇప్పించే బాధ్యత తనదేనని చెపా- ్వరు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను మిత్రమా అంటూ పలుమా ర్లు సంబోధించడం సభికులను ఆశ్చర్యానికి గురిచేసింది. నాలుగు రోజుల క్రితమే సీఎం రేవంత్‌రెడ్డి తనకు మిత్రుడంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్య లు ఇప్పుడు చర్చనీయాంశమ- య్యాయి. ప్రతి బ హిరంగ సభలో దేవుళ్లపై ఒట్టేస్తూ వస్తున్న ముఖ్యమంత్రి ఈసారి బాసర సరస్వతి అమ్మవారిపై ఒట్టేయడం గమనార్హం. పసుపుబోర్డును ఎక్కడ ఏర్పా టు చేస్తున్నారో చెప్పకుండా బీజేపీ మోసం చేస్తున్నదని సీఎం మండిపడ్డారు. వారిచ్చిన జీవోలో నిజామాబాద్ పేరే లేదని అన్నారు. పసుపు బోర్డును ఎక్కడ, ఎప్పటిలోగా స్థాపిస్తారో కూడా చెప్పకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.గ్యారెంటీలు అమలు చేస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటివరకు ఐదింటిని అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలో రైతులకు రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని అన్నారు. రైతులు ఎంత వరి పండించినా రూ.500 బోనస్ చెల్లించి ఆ వడ్లు మొత్తం కొనుగోలు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం పంటల సాగు కాలం అయినపోయినందున వచ్చే సీజన్ నుంచి ప్రభుత్వం వరికి బోనస్ చెల్లిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రాణహిత చేవెళ్లలో భాగంగా తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఆ ప్రా- జెక్టుకు అంబేద్కర్ పేరు పెడుతామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజురు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశం కల్పించనున్నట్టు పేర్కొన్నారు. వంద రోజుల్లో తాము ఎన్నో పథకాలు అమలు చేశామని, రాష్ట్రంలో 2 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని చెప్పారు. దీంతో ఆర్టీసీని అప్పుల ఊబి నుంచి కాపాడి 50 వేల మంది ఆర్టీసీ కార్మికులను ఆదుకున్నామని తెలిపారు.

# మే 20 నుంచి పరీక్షలు తెలంగాణ టెట్




హైదరాబాద్, ఏప్రిల్ 22: తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ముగిసింది. ఏప్రిల్ 20 (శనివారం)తో తుది గడువు ముగిసింది. ముగింపు సమయం నాటికి 2,83,441 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిల్లో పేపర్ 1 పరీక్షకు 99,210 మంది దరఖాస్తు చేసుకోవగా.. పేపర్ 2 పరీక్షకు మరో 1,84,231 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలుత ఏప్రిల్ 10వ తేదీని చివరి తేదీగా ప్రకటించడంతో ఏప్రిల్ 9 నాటికి కేవలం 1.90 లక్ష దరఖాస్తులు మాత్రమే అందాయి. ఆ తర్వాత మరో 10 రోజులు అంటే ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించడంతో అప్లికేషన్ల సంఖ్య స్వల్పంగా పెరిగింది. గత టెట్‌లో 2.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.అప్లికేష- న్‌లోని వివరాలను సవరించుకునేందుకు అవకాశం ఇవ్వగా.. అందులో పేపర్ 1కి 6,626 మంది, పేపర్ 2కి 11,428 మంది అభ్యర్థులు తమ వివరాలను సరిచేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్ష నిర్వహిస్తామని ఇప్పటికే విద్యాశాఖ స్పష్టం చేసింది. న్ 12న టెట్ 2024 ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా ఇప్పటికే 11,062 పోస్టులకు డీఎస్సీ ప్రకటన వెలువడింది. ఇప్పటికే టెట్‌లో అర్హత పొందిన వారు డీఎస్సీ ప్రిపరేషన్‌పై ఫోకస్ పెడుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి గానూ డీఈఈ సెట్ 2024కు ఈ రోజు నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు కమిషనర్ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ డైట్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# 27 నుంచి విశాఖ-బెంగళూరు మధ్య వేసవి స్పెషల్ రైలు సర్వీసులు..



వాస్తవ తెలంగాణ న్యూస్ : వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీ ఉండటంతో దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) పెద్ద ఎత్తున ప్రత్యేక రైలు సర్వీసులు నడుపనున్నది. ఇందులో భాగంగా విశాఖపట్నం-బెంగళూరు మధ్య 20 ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్లు తెలిపింది. ఈ నెల 27 నుంచి జూన్ 30 వరకూ శని, ఆదివారాల్లో మాత్రమే ఈ సర్వీసులు అందుబ్నాటో ఉంటాయని ఎస్‌సీఆర్ వెల్లడించింది.విశాఖపట్నం నుంచి ఈ నెల 27 మధ్యాహ్నం 1.15 గంలకు విశాఖపట్నం %-% బెంగళూరు (08549) రైలు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు బెంగళూరుకు చేరుతుంది. అలాగే బెంగళూరులో ఆదివారం (ఏప్రిల్ 28) ఉదయం 8.50 గంటలకు బయలుదేరి మరునాడు తెల్లవారుజామున 3.10 గంలకు విశాఖపట్నానికి చేరుకుంటుంది.దువ్వాడ, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట, కృష్ణరాజపురం స్టేషన్ల మీదుగా ఈ సర్వీసులు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైలు సర్వీసుల్లో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని ఎస్‌సీఆర్ అధికారులు చెప్పారు.

# నవరత్నాలకు మించిన హామీలు ?

వాస్తవ తెలంగాణ న్యూస్ : వైసీపీ అధినేత, సీఎం జగన్ గేర్ మారుస్తున్నారు. బస- ్సయాత్రతో ప్రచారంలో దుమ్మురేపుతోన్న ఆయన.. వైసీపీ మేనిఫెస్టోపైనా స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇవాళ ఉత్తరాంధ్ర కీలక నేతలతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలోనే మేనిఫెస్టోను ఫైనల్ చేయనున్నారు. ఇంతకీ.. వైసీపీ మేనిఫెస్టో ఎలా ఉండబోతోంది.? వైసీపీ మేనిఫెస్టో ఉ త్తరాంధ్ర ఎజెండా ఉంటుందా.? నవరత్నాలను మించి ఉంటుందా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం రాబోతోంది.ఏపీ రాజకీయాలు హాట్‌హాట్‌గా కొనసాగుతున్న వేళ.. రెండుమూడు రోజుల్లో మేనిఫెస్టో విడుదలవుతుందని వైసీపీ నేతలు చెప్తున్నారు. సిద్ధం సభల్లోనే మేనిఫెస్టో రిలీజ్ చేస్తారని ప్రచారం జరిగినా.. ఏపీలోని రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 25న సీఎం జగన్ నామినేషన్ దాఖలు తర్వాత మేనిఫెస్టో ప్రకటన ఉంటుందంటున్నారు. ప్రస్తుతం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర విశాఖలో కొనసాగుతోంది. దాంతో.. ఇవాళ ఉత్తరాంధ్ర వైసీపీ నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో వైసీపీ మేనిఫెస్టో ఫైనల్ చేస్తారని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. ప్రధానంగా.. ఈ మేనిఫెస్టోలో ఉత్తరాంధ్రకు ఘనమైన హామీలుంటాయని తెలుస్తోంది. అలాగే.. సంక్షేమ పథకాల విషయంలోనూ మరోసారి జగన్ మార్క్ కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రకటించిన మేనిఫెస్టోలోని మెజార్టీ హామీలను అమలు చేసి చూపించిన జగన్.. ఈ సారి కూడా నవరత్నాలకు మించిన పథకాలతో ప్రజల ముందుకొచ్చే అవకాశం ఉంది.వాస్తవానికి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హడావుడి ఊపందుకుంది. అందులోనూ.. సీఎం జగన్ మంచి దూకుడు మీదున్నారు. ఒకపక్క అభ్యర్థుల ప్రకటన.. సిద్ధం సభలు.. ఆ తర్వాత బస- ్సయాత్రతో హోరెత్తిస్తున్నారు. ఇక.. ప్రతిపక్ష కూటమి సీట్ల సర్దుబాటులోనే తర్జనభర్జన పడుతుంటే.. వైసీపీ మేనిఫెస్టో రిలీజ్‌కు రంగం చేస్తోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్ని



దాదాపుగా అమలు చేసేసిన వైసీపీ.. ఇప్పుడు సరికొత్త స్కీమ్‌లతో మేనిఫెస్టోకు ఫైనల్ టచ్ ఇస్తోంది. ఈ క్రమంలోనే.. రైతులు, కార్మికులు, మహిళలు, అవ్వాతాతలు, యు- ్వత, విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో కంటే ప్రతి విషయంలోనూ అధిక లబ్ధి చేకూర్చేలా మేనిఫెస్టో ఉంటుందంటున్నారు వైసీపీ నేతలు. తమ మేనిఫెస్టో చూశాక ప్రతిపక్షాలకు దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ కావడం ఖాయమని చెప్తున్నారు. ఈ క్రమంలోనే.. రెండు రోజుల్లో వైసీపీ మేనిఫెస్టో రిలీజ్ చేస్తామన్నారు వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. సీఎం జగన్ బస్సు- యాత్రకు వస్తున్న విశేష స్పందనతో ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో కూడా

# ఏపీ పదో తరగతి పరీక్షల్లో బాలికలదే పైచేయి.. 84.69 శాతం ఉత్తీర్ణత



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మరోసారి బాలికలే పైచేయి సాధించారు. పదోతరగతి వార్షిక పరీక్షల ఫలితాలను ఏపీ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ విడుదల చేయనున్నారు. పరీక్షల్లో 84.69 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 84.34 శాతం మంది ఉత్తీర్ణులవగా, బాలికలు 89.17 శాతం మంది పాసయ్యారు.మార్చి 18 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించారు. దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 5 లక్షల 34 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక రాష్ట్రంలోని 2300 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత నమోదయింది. 17 స్కూళ్లలో ఒక్కరుకూడా పాస్ కాలేదు. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్లు bse.ap.gov.in, results.bse.ap.gov.in లో చూసుకోవచ్చు.

# కేజ్రీవాల్ ఆరోగ్యంపై మెడికల్ బోర్డు

## ప్రత్యేక కోర్టు ఆదేశం



న్యూఢిల్లీ వాస్తవ తెలంగాణ న్యూస్ : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరమా? కాదా? నిర్ణయించడం కోసం ఓ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఎయిమ్స్‌ను ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. ఆయన వైద్యుడు ఆయనకు సూచించిన ఆహారానికి, ప్రస్తుతం ఆయన జైలులో తింటున్న ఇంటి భోజనానికి తేడా ఉందా? అనే విషయాన్ని కూడా పరిశీలించాలని తెలిపింది. తన భార్య సమక్షంలో తన వైద్యుడిని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. జైలులో తనకు ఇన్సులిన్‌ను ఇవ్వకపోవడం వల్ల తన బ్లడ్ సుగర్ లెవెల్స్ ప్రమాదకరంగా పెరుగుతున్నాయని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ, అవసరమైన అన్ని రకాల చికిత్సలను కేజ్రీవాల్‌కు అందజేయాలని అధికారులను ఆదేశించింది.తీహార్ జైలు అధికారులు ఆదివారం విడుదల చేసిన స్టేట్‌మెంట్‌లో, తాము ఎయిమ్స్ వైద్యులతో కేజ్రీవాల్‌కు వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు. వైద్యు లు ఆయనకు ఇన్సులిన్ ఇవ్వాలని చెప్పలేదని తెలిపారు. దీనిపై స్పందించిన కేజ్రీవాల్ తీహా ర్ జైలు సూపరింటెండెంట్‌కు సోమవారం రాసిన లే ఖ లో , తాను ప్రతి రోజూ ఇన్సులిన్ అడుగుతున్నానని, మధుమేహం పరిస్థితి పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎయిమ్స్ వైద్యులు చెప్పలేదని తెలిపారు.

# ఆరు నెలలుగా పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు




**-ఉప్పల్ సిపిఎం పార్టీ కార్యదర్శి గుంటోజు భీష్మ చారి**

**రామంతపూర్, ఏప్రిల్ 22 ( వాస్తవ తెలంగాణ ):** అధికారుల నిర్లక్ష్యం గత ఆరు నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లతూ ప్రజల పాలిట శాపంగా మారి వాన దారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఉప్పల్ డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి గుంటోజు భీష్మ చారి ఆరోపించారు. రామంతపూర్ భగయత్ మెయిన్ రోడ్డు పక్కన పెట్రోల్ బంకు సమీపం లో గల టిఫిన్ సెంటర్ వద్ద గత ఆరు నెలలుగా డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఆయన ఆరోపించారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వెల్లడించారు. నాగోల్ నుండి ఉప్పల్ మెయిన్ రోడ్డుకు వచ్చే ప్రధాన రహదారిపైనే గత ఆరు నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దానివల్ల ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ పొంగిపొర్లుతూ అధి కాస్త పెద్ద నాలాగా మారిపోయి రోడ్ల వెంట మురుగునీరు ప్రవహిస్తున్నదని ఆయన తెలిపారు. తీవ్ర దుర్గంధం ఏర్పడుతూ ప్రజలు రోగాలను బారిన పడుతూ ఆ దారిన వెళ్లి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పొంగిపొర్లుతున్న డ్రైనేజీని మ ం - రమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆంజనే-యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి







ఉప్పల్, ఏప్రిల్ 22( వాస్తవ తెలంగాణ ): డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మార్కండేయ నగర్ పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథి లు గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జీ జహంగీర్ పాషా, సోమ శేఖర్ రెడ్డి ,కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి లు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నా కోసం కష్టపడి ప్రతి గడప తిరుగుతూ మీరే ఒక అభ్యర్థిగా అనుకొని ప్రచారంలో పాల్గొని నా విజయానికి కృషి చేసిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మరి అదే విధంగా మన ఉప్పల్ నివాసి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ని ఎంచుకోవడం జరిగింది. నా గెలుపుకు ఏ విధంగా అయితే కష్టపడి పని చేస్తారో అదే విధంగా మరి మన రాగిడి లక్ష్మారెడ్డి కోసం కూడా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ జహంగీర్ పాషా మాట్లాడుతూ ప్రాంతేతరులు మల్కాజ్గిరి నియోజకవర్గంలో బరిలో ఉన్నారని మన ప్రాంత వ్యక్తిని మనం గెలిపించుకోవాలని దానికి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరు గడపగడప సందర్శిస్తూ ప్రచారంలో పాల్గొనాలని అలాగే గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన గెలుపుకు సహాయపడతాయని అన్నారు. అనంతరం సోమ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమ-యం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలందించే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార స్వామి , బేతాళ బాలరాజు , మనెమ్మ ,లక్ష్మి నారాయణ పటేల్, మురళి పంతులు, శిరీష రెడ్డి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను స్వచ్ఛ ఆటోలకే అందజేయాలి





**-రోడ్లపై చెత్త వేస్తే 1000 రూపాయల జరిమానా**
**-ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు**

**చిలుకా నగర్, ఏప్రిల్ 22( వాస్తవ తెలంగాణ):** ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్ లో మెయిన్ రోడ్డు కావేరి నగర్ కల్వర్ట్ వద్ద ఉ న్న జీవీపీ( గార్బేజ్ వనరబుల్ పాయింట్ ) ఎలిమినేషన్ చేయడంలో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వినూత్న విధంగా ఆ జీవీపీ పాయింట్ వద్ద నూతన టెక్నాలజీ ద్వారా తయారైన సీసీ కెమెరా విత్ మైక్ సిస్టం ఏర్పాటు చేశారు. అట్టి కెమెరా లో ఉన్న మెమొరీ కార్డును జిహెచ్ఎంసి అధికారులు , జీవీపీ పక్కనే గల వ్యాపారస్తులకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఫోన్ యాప్ ద్వారా అనుసంధానం చేసి 24 గంటలు ప్రతిరోజు మానిటర్ చేయు విధంగా అక్కడ చెత్త పడకుండా అక్కడ చెత్త పడవేసిన వారికి వేయి రూపాయలు జరిమానా విధించబడుతుందని ఆ మైకు ద్వారా తెలియజేస్తారు. సీసీ కెమెరా ద్వారా గుర్తించిన వాహనదారులకు , పాదచారులకు వెయ్యి రూపాయలు పెనాల్టీ విధిస్తామని ఈ విధానాన్ని ఎప్పటికప్పుడు కార్యాలయం నుండి లేదా మనమున్న ఏ స్థలము నుండైనా 24 గంటలు కూడా మానిటర్ చేయు వీలున్న విధముగా ఏర్పాటు చేశారు. ఈ కెమెరాను స్థానిక వ్యాపారస్తులు టి. రాజు, ఎండి ఇబ్రహీం ఈ కెమెరాను సామాజిక బాధ్యత కింద స్పాన్సర్ చేశారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు డిప్యూటీ సీసీ కెమెరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ వి విభాగం సెక్షన్ హెడ్ చందన, శానిటరీ సూపర్వైజర్లు రాజేశ్వర్ రెడ్డి , సుదర్శన్ జవాన్లు ఎస్ఎఫ్ఏలు , మహిళా విభాగం యు సి డి సెక్షన్ నుండి నుండి ఆర్పి పి. మల్లీశ్వరి స్థానిక ప్రజలు వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు , స్థానికులు కలిసి త్వరలో ఆ జీవీపీని అందరి సహకారంతో ఎలిమినేట్ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు డిప్యూటీ కమిషనర్ మీ ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయక జిహెచ్ఎంసి ఆటో వారికే అందించాలని ఆటో వారికి నెలసరి రుసుము చెల్లించాలని ప్రజలకు వివరించారు. ముఖ్యమైన జీవీపీ పాయింట్లను గుర్తించి లోకల్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ద్వారా లేదా ఇతర డోనర్ల ద్వారా ఇలాంటి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ప్రజలందరూ సహకరించాలని మీ ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తను మోరీల్లో , నాళాల్లో , బహిరంగ ప్రదేశాల్లో పడవ వేయకూడదని, నాళాల్లో ,మోరీల్లో పడవేయడం వల్ల నీళ్లు నిలిచి దోమలు అభివృద్ధి చెంది వర్షాకాలాల్లో కాలనీలు బస్తీలు ముంపునకు గురవుతాయని పేర్కొన్నారు.

# జన జాతర బహిరంగ సభకు తరలి వెళ్లిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



ఉప్పల్, ఏప్రిల్ 22 ( వాస్తవ తెలంగాణ ): అంతాయిపల్లిలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ వేసిన సందర్భంగా జరుగుతున్న జన జాతర బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. చర్లపల్లి డివిజన్ ఇంఛార్జి తవిడబోయిన గిరిబాబు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి , గోపాల్ యాదవ్ , ముస్తాక్ , నాగిళ్ల బాల్ రెడ్డి ముఖ్య



నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి అపూర్వస్పందన**

చిలుకానగర్, ఏప్రిల్ 22( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్ లోని మండే మార్కెట్ లో సోమవారం సాయంత్రం రాగిడి రజని, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మార్కెట్ కు వచ్చిన స్థానికులకు కరపత్రాలను పంచుతూ ఓట్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు ,ఎదుల కొండల రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, పండ్ల కిషన్, రామానుజం, అశోక్ చారి, మహమూద్,,అనీఫ్ గౌస్,ఫరూక్, బ్యాంటి,సంతోష్,కుమార్ , నారాయణ , సుభద్ర ,ఆండాలు, సత్యవతి



, లక్ష్మి, శైనాజ్,ఉమా తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు ఈటల రాజేందర్ ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి: ఈటల జమున





**-హబ్సిగూడ డివిజన్లో ఈటల సతీమణి ఈటల జమున ప్రచారం**

**హబ్సిగూడ, ఏప్రిల్ 22( వాస్తవ తెలంగాణ ):** ఈటల రాజేందర్ అందరికీ సుపరిచితుడు ఉద్యమకారుడు అందరి సమస్యను తీర్చేవాడిగా మంచి పేరు ఉందని మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ఈటెల రాజేందర్ సతీమణి ఈటల జమున ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అప్సిగూడ డివిజన్లో గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రాష్ట్ర బీజేపీ మహిళా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, ఈటెల రాజేందర్ అనుచరుడు, సీనియర్ బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్, లతారెడ్డి, వెంకన్న, లక్ష్మణ్, రాగి వెంకటరెడ్డి, రేణుక, వెంకట సాయి, ఎల్లయ్య, అశోక్ లతో కలిసి ఈ జిల్లా జమున గడపగడపకు తిరుగుతూ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించి ప్రధానమంత్రిగా మోడీకి మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మోడీ దేశ ప్రజలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసి ఓట్లు అభ్యర్థించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు తన భర్త ఈటెల రాజేందర్ కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. సేవా గుణం కలిగిన ఈటెలను గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు.



# బి ఆర్ ఎస్ పార్టీకి చిలుకానగర్ మాజీ కార్పొరేటర్ గోపు సరస్వతి రాజీనామా

చిలుకా నగర్, ఏప్రిల్ 22( వాస్తవ తెలంగాణ ):చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ గోపు సరస్వతీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపు సదానంద్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖ ను పార్టీ అధినేత కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు పంపారు. గతంలో పార్టీ టికెట్ నిరాకరించడం, ఉ ద్యమకారులకు సరైన గౌరవం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. తమ అనుచరులతో చర్చించి ఏ పార్టీలో చేరాలనేది త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ గౌనీ సురేష్ గౌడ్.

**సురేష్ గౌడ్ తో పాటు మరో 50 మంది కాంగ్రెస్ లో చేరికలు**

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకే బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు ప్రారంభమయ్యాయి అని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు , సోమవారం రోజున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శంకర్ గౌనీ సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు , వీరికి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేస్తుందని మరో అడుగు ముందుకేసి త్వరలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సిఎం



రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తమని తెలిపారు, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో వెంకట చారి , లింగారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , యువ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మెదక్ లో వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

**- ముత్యం ప్రవీణ్ కుమార్**



కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ పార్లమెంట్ స్థానంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యం అని కొల్చారం మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన ఓ సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్ అసెంబ్లీ కాన్స్టెన్సీ బి ఆర్ ఎస్ కు కంచుకోటగా పేరు మోసిందని, అందులో కొల్చారం మండలంలో మెజార్టీ సంఖ్యలో బారాస వాదులున్నారన్నారు. ఇటీవల కొందరు నాయకులు పార్టీని వీడినట్లు వచ్చిన వార్తలపై ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కొందరు నాయకులు కేవలం తమ స్వార్థపూరిత ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు ప్రభుత్వ అండదండల కోసమే పార్టీని వీడారని చెప్పుకొచ్చారు. అటువంటి మోసపూరిత నాయకులను ప్రజలు ఎన్నటికీ నమ్మరన్నారు. "నర్సాపూర్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ" అనే పేరు తెచ్చిన నిఖార్సయిన బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీతోనే కొనసాగుతున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బారాస అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి బి ఆర్ ఎస్ సత్తా చాటుతామన్నారు.

# పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి



**- ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్: దేవాలయాల వికాసమే మానవజాతి మనుగడకు జీవగర్ర అని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా సోమవారం నరసాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ ఆచార సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో దేవాలయాలు సజీవ సాక్షాలుగా నిలుస్తాయి అన్నారు. దేవాలయ ఉత్సవాలు, జాతరల ద్వారా ప్రజలలో మానవత్వ కోణాలైనా ఐక్యమత్యం, స్నేహశీలం, శాంతి, దానగుణం వంటి లక్షణాలు అభివృద్ధి చెంది మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో తనను గెలిపించారని, ప్రజా సమస్యలు తీర్చే శక్తి తనకు సమకూర్చాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, ముదిరాజ్ బంధువులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంజుల కాశీనాథ్ జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ బి ఆర్ ఎస్ మండల నాయకులు గ్రామ ముదిరాజులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు


# కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్ గౌనీ సురేష్ గౌడ్.





**సురేష్ గౌడ్ తో పాటు మరో 50 మంది కాంగ్రెస్ లో చేరికలు**

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకే బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు ప్రారంభమయ్యాయి అని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు , సోమవారం రోజున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శంకర్ గౌనీ సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు , వీరికి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేస్తుందని మరో అడుగు ముందుకేసి త్వరలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తమని తెలిపారు, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో వెంకట చారి , లింగారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , యువ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# అంబలి కేంద్రం ప్రారంభం సదాశివపేట.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద అంబలి కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పటేల్ శివరాజ్ పార్టీ ముఖ్య అతిథిగా ప్రారంభించారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆత్మకూరు రామా గౌడ్ తన తండ్రి ఆత్మకు జ్ఞాపకార్థం అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామారావు కొంపల్లి సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు శివరాజ్ పాటిల్ సతాని శ్రీశైలం కలీం నరసింహ గౌడ్ విజయ్ కుమార్ మల్లేశం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నాతో పాటు గౌడ్ సోదరులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సదాశివపేట వాస తెలంగాణ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లా, మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనగా నాడు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ విజయవంతంగా దాఖలు చేశారు. ఈ సందర్భంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో మాట్లాడుతూ స్వాతంత్రం సాధించుకొని 75 సంవత్సరాలు గడిచినా కూడా రాష్ట్రాలకు అప్పు పెరిగిపోతుందే గాని ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదని, స్వాతంత్ర సమరయోధులు కలలు కన్న రాజ్య స్థాపన కోసం , ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం మెదక్ పార్లమెంట్ లోని నర్సాపూర్, మెదక్ ,సంగారెడ్డి ,పటాన్చెరు, దుబ్బాక, గజ్వేల్ , సిద్దిపేట్ ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేసి ప్రజల ఆశీర్వాదం పొంది , ప్రజా బలంతో మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఖాయమని ఈ ప్రజాక్షేత్రంలో ప్రజలు మార్పు కోరుకుంటూ కొత్త నాంది పలుకుతారని తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా వై శ్రీనివాస్ గౌడ్, డాకూర్ సుధాకర్, వై విగ్నేష్ గౌడ్, కోవారి శ్రీనివాస్ గౌడ్ మరియు మెదక్ పార్లమెంట్ ప్రజలుపాల్గొన్నారు.



# సారు జరగి మోరీలు సాప్ చేయరా?



**- సాతెల్లి వాడ కాలనీవాసులు**

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని సాతెల్లి వాడలో మోరీలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. దుర్వాసన తట్టుకోలేక ప్రజలు పంచాయతీ సెక్రటరీతో మోరీలు తీయించమని వేడుకున్నా ప్రయోజనం లేదు. సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటినుండి పంచాయతీ సెక్రటరీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతుంది. నాటినుండి కొల్చారం లోని సాతెల్లి వాడలో మోరీలు సాప్ చేసింది లేదు. చెత్త, వ్యర్థపదార్థాలతో మురుగునీరు పేరుకుపోయి వాడంత దుర్గంధం వెదజల్లుతోంది. ఈ విషయమై కాలనీవాసులు రెండు మూడు పర్యాయాలు పంచాయతీ సెక్రటరీతో చెప్పగా ఎప్పుడు చెప్పిన ఏ రోజు కా రోజు సఫాయి వారు మీ వాడకే వస్తున్నారు సాఫ్ చేస్తారు అనేవాడు. కానీ సఫారీ వారు వచ్చింది లేదు మోరీలు తీసింది లేదు. సఫయి వారిని ప్రశ్నించగా తమదేం లేదని సెక్రటరీ చెప్పిందే తాము చేస్తామని, ఇప్పటివరకు సెక్రెటరీ సాతెల్లి వాడలో మొరీలు సాప్ చేయమని చెప్పింది లేదన్నారు. ఈ విషయంపై కాలనీవాసులు కన్నెర్ర చేస్తూ ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మోరీలు షాప్ చేసే విధంగా చూడాలని కోరారు

# నామినేషన్ దాఖలు చేసిన బీబీ పాటిల్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ వచ్చినది టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బీవీ పాటిల్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి తో కలిసి కలెక్టర్ వల్లూరు క్రాంతికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జైరాబాద్ సీటును మోడీకి బహుమతిగా ఇద్దాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డిలో బిజెపి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బివి పటేల్ తదానంతరం సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం మోడీ గత పది సంవత్సరాలుగా విశేషంగా కృషి చేస్తున్నారని మోడీకి జహీరాబాద్ సీట్లు బహుమతిగా ఇద్దామని పైడి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. బి బి పాటిల్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ కలిసి బిజెపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆ నమ్మకం నాకు ఉందని ఆయన వెల్లడించారు. కార్యక్రమానికి అలాగే నామినేషన్ వేయడానికి భారీ ఎత్తున కార్యకర్తలు ర్యాలీగా పాల్గొని నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

# సంగారెడ్డి నామినేషన్ వేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి

సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :జైరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కామారెడ్డి జిల్లా గాంధారి కి చెందిన మహాదేవస్వామి సోమవారం నామినేషన్ వేశారు. ఈ మేరకు సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహాదేవ స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక ధర్మ సంస్కృతి చాటి చెప్పేందుకే స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీ ఎన్నికలు బరిలో నిలుసున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత ధర్మా సంస్కృతిని చాటే చెప్పాలని ఆయన పలువురికి తెలిపారు.





# కృష్ణంపల్లి వాలంటీర్ల రాజీనామా

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణంపల్లి సచివాలయానికి చెందిన ఆరుగురు వాలంటీర్లు రాజీనామా చేశారు ఉదయగిరి ఎంపీడీవో ఈశ్వరమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వాలంటీర్లను ప్రతిపక్షాలు హేళన చేయడం బాధాకరమన్నారు రాజీనామాలు చేసి జగనన్న గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు

# సంగారెడ్డి రేవంత్ రెడ్డిని ప్రజల నమ్మరు మాజీ మంత్రి హరీష్ రావు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సంగారెడ్డిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని రైతులు ఆటో సోదరులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఆయన ఎద్దేవ చేశారు అవ్వ తాతలకు ఇస్తానన్న పింఛన్ ఏమైందని ప్రశ్నించారు ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని ఎన్ని మోసాలు చేసినా రేవంత్ ను ప్రజలు ఓడిస్తారన్నారు. రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తానని మళ్లీ ఆగస్టు 15న చేస్తానని అనడం ఇది ప్రజలు గమనించవలసిన విషయమని హరీష్ రావు తెలిపారు. ప్రతి మాట ఆయన నోటి వెంబడి అబద్ధాలే అని హరీష్ రావు తెలిపారు మోసాలు చేయడం ఆయనకు అలవాటు రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన వివరించారు.



# బ్రహ్మంగారిమఠంలో మేకపాటి ప్రత్యేక పూజలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వైయస్సార్ జిల్లా బ్రహ్మంగారిమఠంలో సోమవారం ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనుండగా ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ స్వామివారిని దర్శించుకున్నారు అలాగే నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నారు



# కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వమే.

**7 అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ కైవసం చేసుకుంటాం – ఉమ్మడి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.**



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో ఎన్ డి ఏ కూటమికి చెందిన బి జె పి ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమికి చెందిన తెలుగుదేశం ప్రభుత్వం రాబోతుంది అని టి డి పి, బి జె పి, జనసేన ఉమ్మడి ఎన్ డి ఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నిరాడంబరంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంకి ఆయన సతీమణి, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు పార్లమెంట్ ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ తో కలిసి వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణ కు నామినేషన్ పత్రాలు దాకలు చేసారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియా సెంటర్ లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో గత ఐదు సంవత్సరాలలో వై సి పి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాలా వెనకబడి ఉంది అన్నారు. రాష్ట్రంలో ఇప్పటిదాకా అరాచక పాలన సాగుతుంది అన్నారు. జగన్ విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలు తట్టుకోలేకపోతున్నారని ఈ ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమిని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు అన్నారు. పేద ప్రజల బతుకులు బాగుపడాలి అంటే కేంద్రంలో బి జె పి ప్రభుత్వం రాష్ట్రములో తెలుగుదేశం ప్రభుత్వం గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. అత్యధిక మెజారిటీ సాధిస్తా ఈ ఎన్నికల్లో కోవూరు అసెంబ్లీ నుంచి ఎన్ డి ఏ అభ్యర్థిగా తాను అత్యధిక మెజారిటీ సాధిస్తానని అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. సోమవారం తన భర్త, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆమె హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని మీడియా పాయింట్ వద్ద విలేకర్లతో మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ ఆడపడుచు అయిన తనను ప్రతిఒక్కరు ఆదరిస్తున్నారని ఏ ఇంటికి వెళ్లినా తనకు మంగళ హారతి పడుతున్నారని ఆమె అన్నారు. సిట్టింగ్ శాసనసభ్యుడు అయిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని అవి కాన మానుకోకపోతే ప్రజలే బుద్ది చెప్తారు అని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బి జె పి జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాడు మండలంలో పదవ తరగతి ఫలితాలలో 87 శాతం ఉత్తీర్ణత.

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండలంలోని 12 ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు హాజరైన 374 మంది విద్యార్థులకు గాను 326 మంది ఉత్తీర్ణైనారు.87 శాతం ఉత్తీర్ణత లభించింది.బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల నందు 14 మందికి గాను 14 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది.చుంచులూరు ఉన్నత పాఠశాలలో 31 మందికి గాను 25 మంది,కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలో 18 మంది గాను 16 మంది,మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 62 మందికి గాను 48 మంది,చిలకపాడు ఉన్నత పాఠశాలలో 15 మంది గాను 14 మంది,పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 మంది గాను 14 మంది,పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో 34 మందికి గాని 28 మంది,టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాలలో 25 మందికి గాను 22 మంది,నందవరం ఉన్నత పాఠశాలలో 30 మందికి గాను 28 మంది,కంపసముద్రం ఉన్నత పాఠశాలలో 19 మంది గాను 13 మంది,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 39 మంది గాను 36 మంది,ఏపీ మోడల్ స్కూల్ నందవరం నందు 72 మంది గాను 68 మంది ఉత్తరలైనారు.ఏపీ మోడల్ స్కూల్,నందవరం కు చెందిన మనోజ్ 577 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించాడు.పొలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన చందన 566 మార్కులతో ద్వితీయ స్థానం,నందవరం ఉన్నత పాఠశాలకు చెందిన



తస్లీమా కౌసర్ 564 మార్కులతో తృతీయ స్థానం,ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన వెంకట ముఖేష్ 563 మార్కులతో నాలుగో స్థానం,చుంచులూరు ఉన్నత పాఠశాల చెందిన జ్ఞాపిక 561 మార్కులతో ఐదవ స్థానం సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారులు నజీర్ భాష,ధనలక్ష్మి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# నిడారంబంగా రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నామినేషన్



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆయన నివాసం కోలాహారంగా మారింది నామినేషన్ వేసేందుకు వెళ్లే ముందుగా వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగరంలోని మూలపేట శివాలయంలో ఆ పరమశివుడుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవదేవుని శుభ ఆశీస్సులు పొందారు కుటుంబసభ్యులు శ్రేయోభిలాషులు, సన్నిహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ ఆశీస్సులతో హంగు ఆర్భాటాలకు దూరంగా నెల్లూరు ఆర్డీవోకార్యాలయంలో సోమవారం ఉదయం 11.30-12.00 గంటల మధ్య రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ వేశారు.నామినేషన్ వేసిన అనంతరం వెలుపలికి వచ్చిన వైస్సార్సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు పెద్ద ఎత్తున జయహో ఆదాల, విజయహో ఆదాల, జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం, కాబోయే ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు అనంతరం వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కలుసుకునేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన కార్యాలయం చేరుకున్నారు నామినేషన్ సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి తనకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రూరల్ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సత్తా చాటిన బొర్రా లోకేష్



పదో తరగతి పరీక్షా ఫలితాలలో 558 మార్కులు

వాస్తవ తెలంగాణ న్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం పూలతోట జడ్పీ హై స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బొర్రా లోకేష్ 558 మార్కులతో హైస్కూల్లో విజేతగా నిలిచాడు. దొరవారిసత్రం మండలంలో రెండో స్థానంలో నిలిచాడు. 558 మార్కులతో మొదట స్థానంలో వచ్చిన బొర్రా లోకేష్ ను హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు. బొర్రా లోకేష్ తల్లిదండ్రులు తల్లి నారాయణమ్మ తండ్రి సిరాజ్ మాట్లాడుతూ పూలతోట హై స్కూల్ నందు మా బిడ్డ 558 మార్కులతో మొదటిగా వచ్చినందుకు తల్లిదండ్రులుగా మేం ఎంతో సంతోషిస్తున్నామని, లోకేష్ కు చదువు చెప్పిన స్కూల్ టీచర్లకు ప్రధానోపాధ్యాయులకు మా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తల్లిదండ్రులు తెలియజేశారు.

# సమావేశంలో మాట్లాడుతున్న సోము అనిల్ కుమార్ రెడ్డి

**ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు**
**రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలి**
**నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం**
**సోము అనిల్ కుమార్ రెడ్డి.**

ఉదయగిరి ఏప్రిల్ 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా సాధించుకోగలమని ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజున నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల ప్రజలకు సేవ చేయాలనే దుకృథంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. త్రాగునీరు,సాగునీరు, విద్య, వైద్యం కనీస అవసరాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. మేట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గ సస్యశ్యామలం కావాలంటే ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎన్నికల ముందు ఎలాంటి మాయమాటలు చెప్పనని కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాహుల్ గాంధీని ఈ ప్రాంతానికి పిలిపించి మెట్ట ప్రాంత సమస్యలు ఆయనకువివరించి అభివృద్ధి చేస్తానన్నారు. ఉ



దయగిరి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయం అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, సిపిఎం డివిజన్ కార్యదర్శి కాకు వెంకటయ్య, సిపిఎం నాయకులు ఫర్ దిన్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాకర్ల సురేష్

**వేలాదిమంది అభిమానుల సమక్షంలో అభివాదం తెలుపుతూ నడిచిన కాకర్ల సురేష్**
**ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేస్తా..!**
**విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు, ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు.**
**అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన కాకర్ల సురేష్.**
**ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు.**

అందించి బీ ఓ౦



ఉదయగిరి ఏప్రిల్ 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ సోమవారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేశారు. అతిరథ మహారథులు వెంట నడువగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటగా అందరికీ అభివాదం చేస్తూ కాకర్ల సురేష్ ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నుండి ఉదయగిరి వరకు ప్రచార రథంపై అభిమానులకు అభివాదం చేస్తూ ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఏ బీ ఎం సభ ప్రాంగణం నుండి జన సందోహం నడుమ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ నా మీద అభిమానంతో ఇన్ని వేలమంది ప్రజానీకం నా నామినేషన్ కు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. జన సమూహాన్ని చూసిన తరువాత 50,000 మెజారిటీతో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు. ఉదయగిరి దిశ దశ మార్చడంతో పాటు ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. సాగు నీరు భూములను బంజరు భూములుగా చేస్తానని అదేవిధంగా ఇంటింటికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి ఫ్లోర్ సమస్యను పూర్తిగా అధిగమిస్తానని తెలిపారు. ఉదయగిరిని సిరులగిరిగా చేసేందుకు నా వద్ద ప్రణాళిక ఉందని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తానని తెలిపారు. ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా నేను ఎమ్మెల్యేగా గెలిస్తేనే అనుకున్న పనులన్నీ సాధ్యమవుతాయని ఇప్పటివరకు ఎంతోమందిని గెలిపించారని ఒక అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆయన కోరారు. ఎర్రటి ఎండనచైతం లెక్కచేయక ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు ఆత్మీయులకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ నియోజకవర్గ పరిశీలికలు వేనాటి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి బిజెపి ఇన్చార్జి కదిరి రంగారావు జనసేన ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లు కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ కాకర్ల ప్రవీణ కాకర్ల సురేఖ 8 మండలాల తెలుగుదేశం బిజెపి జనసేన కన్వీనర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు

# యువ నాయకుడు మాధవ రావు పుట్టినరోజు వేడుకలు

**యువ నాయకుడు మాధవ రావు పుట్టినరోజు వేడుకలు**

ఉదయగిరి ఏప్రిల్ 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఎన్డీఏ కూటమి



ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ నామినేషన్ వేసిన శుభ సందర్భంగా, ఉదయగిరి మండలం గంగిరెడ్డిపల్లి లోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారికి అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ్ నాయుడు గారిని నియోజకవర్గ పరిశీలకులు వేనాటి సతీష్ రెడ్డి గారిని శాలువా పూలమాలతో ఘనంగా మన్నేటి వెంకటరెడ్డి సన్మానించారు. అదేవిధంగా కొండాపురం మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన యువ నాయకుడు మాధవరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేకును కట్ చేసి మాధవరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తాజుద్దీన్ తనయుడి నిశ్చితార్థ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి లోని ఆదివారం రాత్రి ఉదయగిరి అల్ ఖైర్ పంక్షన్ హాల్ లో జరిగిన నెల్లూరు జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ తనయుడు షేక్ గాజుల సూరజ్ పెళ్లి నిశ్చితార్థ వేడుకలో మాజీ పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి , ఆయన చిన్న కుమారుడు కెయంసి ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మేకపాటి పుథ్వీ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిలివేటి సంజీవయ్య గెలుపు కోసం



**తడ వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం: సూళ్లూరుపేట**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవనిఅత్యధిక మెజారిటీతో. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లోగెలిపించాలనికోరుతూతడ మండల వైసీపీ కన్వీనర్ తడ సర్పంచికెలవి ఆర్ముగం. ఆధ్వర్యంలో. పెరియబట్టు పంచాయతీ గ్రామాలలో. రెండవ రోజు మండల వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు. ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా. నేతలు మాట్లాడుతూ. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని. అభివృద్ధి పథంలో. నడిపించిన ఎమ్మెల్యే. కిలివేటి సంజీవయ్యకి. ఫ్యాను గుర్తు ఓటు వేసి. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని. కోరారు. సంజీవయ్య సూళ్లూరుపేట. నియోజకవర్గానికి. ఎమ్మెల్యేగా కాకుండా. ప్రతి ఇంటికి. పెద్ద బిడ్డగా అండగా నిలబడ్డారని కొనియాడినారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోసారి. సూళ్లూరుపేట నుంచి. మరోసారి ఎమ్మెల్యేగా. సంజీవనను. తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి. మద్యల గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని. కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలవి రఘు రెడ్డి. జె సి ఎస్ కన్వీనర్ ఆర్ కే సుందర్ రెడ్డి. తడ మండల వైఎస్ఆర్సిపి వైస్. కన్వీనర్. మొలవాయిల. రమేష్ రెడ్డి. ఎంపీపీ రమేష్. తడ మండల వైస్ కన్వీనర్. కామిరెడ్డి నంగారెడ్డి. ఎంసీ వైస్. చైర్మన్ నాగరాజురెడ్డి తడ మండల యూత్ ప్రెసిడెంట్. తిరుమలరెడ్డి. స్థానిక సర్పంచ్చిన్నప్పన్ వైస్ సర్పంచ్ శరవన్. సీనియర్ నాయకులు రవి. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేనాడు వాసు మొదలియార్జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు. కోదండం. బీవీ పాలెం సర్పంచ్ కోడి ప్రకాష్పూడి వైస్ సర్పంచ్అనీష్పూడి మాజీ సర్పంచ్. మురుగన్ రెడ్డడివి పాలెం. సీనియర్ నాయకులు. రోజారత్నం. పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# టీవీఎస్ షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



వాస్తవ తెలంగాణ పిట్లం న్యూస్:మండల కేంద్రంలో సోమవారం కోంతం రాజుకు చెందిన నూతన టీవీఎస్ షోరూంను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో టీవీఎస్ షోరూంను ప్రారంభం చేయడం చాలా గొప్ప విషయమని, తద్వారా కొంతమందికి ఉపాధి కలుగుతుందని, కొంతం రాజును ప్రశంసించారు. అనంతరం దుబాయ్ రాజు శాలువా కప్పి ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును సన్మానించారు. అనంతరం షోరూంలో ఏఏ వెరైటీల ద్విచక్ర వాహనాలు ఉన్నాయని పరిశీలించారు. రైతు లకు టీవిస్ ఎక్సెల్ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు అనంతరం కొనుగోలు చేసిన వినియోగదారునికి ద్విచక్ర వాహనాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరుపుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు.

**ధరణిని కాపాడిన జీవజాతిని రక్షించుకుందాం.**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్.**

ఆలూరు ఏప్రిల్ 22 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి, ఇలాంటి భూమిపై రోజురోజుకు భూతాపం పెరగడం, కాలుష్యం వాతావరణం వంటి మార్పులు ఉత్పన్నమవుతూ భూమిని నిలువునా దహించి వేస్తున్నాయన్నారు. మనకు ఉన్నది ఈ భూమి ఒక్కటే కనుక భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తూ వనరులను సంరక్షిస్తూ పర్యావరణం అనుకూల పద్ధతులను పెంపొందిస్తూ మరింత సుస్థిరమైన జీవన శైలి వైపు చర్యలు చేపట్టాలని, పుడమినీ కాపాడుతూనే మనకు మొనగాడా ఉంటుందని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో




వైస్ ప్రిన్సిపాల్ మాధవి, అధ్యాపకులు సుశీల, లక్ష్మీ నరసమ్మ, రాఘవేంద్ర, ముదప్ప, కార్యాలయ సిబ్బంది శేఖర్, ప్రణయ్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా భూషణ్ జాతీయ అవార్డు అందుకున్న డా. కొల్లూరి చిన్నా



(వాస్తవ తెలంగాణ) పెడన:పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) సేవా భూషణ్ జాతీయ అవార్డు సోమవారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డా. సురభి శ్రీధర్ వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు అందజేశారు. దీనిలో భాగంగా "సేవా" రంగంలో గత "నాలుగు దశాబ్దాల" నుండి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి నిస్వార్థ సేవలు అందించిన డా. కొల్లూరి చిన్నా కు ఈ అవార్డును గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఏసీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఉగాది పురస్కారాలు, జాతీయ అవార్డులు కార్యక్రమంలో సేవా భూషణ్ జాతీయ అవార్డు ను అందజేశారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్. దుశ్యాలువాతో సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు సేవా భూషణ్ జాతీయ అవార్డు ను అందజేశారు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దపేట్ శంకర్, నక్షత్ర ఇన్ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్లు చిర్రా రాజు, అనిల్ సింగరేణి కాలరీస్ ఆర్ జీ వన్ జీఎం చింతల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఖాజాపురం రాజేందర్ తదితరులు డా. కొల్లూరి చిన్నాను ఘనంగా సత్కరించారు.


# తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై హనుమాన్ జయంతి ఉత్సవాలు ఆత్రేయ శర్మ

**సామూహిక సత్యనారాయణ వ్రతాలు**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రకృతి రమనీయమైన చెరువు నీళ్ల పక్కన పచ్చ తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయ మందిరం జయంతి ఉత్సవాలు హనుమాన్ మాలదరణ మండల దీక్ష స్వాముల మధ్య తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయ. రామనామ స్మరణతో జపము ప్రదక్షణ ఆలయ మందిరం రామనామ ఆంజనేయ స్మరణతో ప్రశాంత వాతావరణంలో రామనామ స్మరణతో మనసంతా రంజింప చేస్తుంది. ఆలయ అర్చకులు హనుమాన్ గురుస్వామి సలాక ఆత్రేయ శర్మ మాట్లాడుతూ దశాబ్దాల జీవన సమరంలో అలసి సొలసిన వారికి అలంబన ఇచ్చే




ఆధ్యాత్మిక క్షేత్రం అని ఇప్పటికీ కులమత బేధములు లేకుండా స్వామివ జయంతి ఉత్సవాలు ఆశేష భక్తుల మధ్య ఇక్కడ ఎ ం న ం గా జరుపుతున్నామని తెలిపారు. జయంతి ఉత్సవం సందర్భంగా 21. 4. 2024 ఆదివారం క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ త్రయోదశి ఉదయం గణపతి పూజ పుణ్యం పుణ్యాహావాచనం అఖండ దీపారాధన అంకురార్పణము సుందరకాండ గురు చరిత్ర పారాయణంలో ప్రారంభము మన్యుసూక్త పాశు పతము, సీతారామ లక్ష్మణ విగ్రహాలకు అభిషేకం , తీర్థ ప్రసాద వితరణ ,22- 4- 2024 సోమవారం నాడు సంవత్సర చైత్ర శుద్ధి చతుర్దశి రోజున గణపతి నవగ్రహ రుద్ర పంచసూక్త మన్యుసూక్త లక్ష్మీ హెూమంలూ, బిక్ష,




ఇరుముడి మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాదం, 23- 04- 2024 మంగళవారం క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధి పౌర్ణమి హనుమాన్ జయంతి హనుమత్ మన్యు పాషూ పదం, సింధూరం, లక్ష పత్ర పూజ, లక్ష పుష్పార్చన , అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, శ్రీశ్రీశ్రీ యతివార మాధవానంద స్వామి వారి పాద పూజ, అనుగ్రహభాషన , ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు తీర్థప్రసాధన వితరణ అన్నదానం మాల విరమణ ఉంటుందని మీడియాతో మాట్లాడుతూ గురుస్వాములు ఆత్రేయ శర్మ, శేఖర్, గడ్డం ప్రశాంత్ కుమార్, మల్లికార్జున్ గౌడులు తెలిపారు. దంపతులందరూ కలియుగ దైవం సత్యనారాయణ స్వామి వ్రతం చేపించుకోగలరని సత్యనారాయణ స్వామి వ్రతం చేపించుకున్న వారికి సకల దోషములు తొలగిపోవునని సాధ్యమైనంతవరకు సత్యనారాయణ స్వామి వ్రతం చెప్పించుకోగలరని కోరారు.

# జిల్లాలో నామినేషన్ల కోలాహలం.



నాలుగోరోజు నామినేషన్ దాఖలు చేసిన 30 మంది అభ్యర్థులు...
నెల్లూరు పార్లమెంటు స్థానానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.
నెల్లూరు రూరల్ లో ఆదాల, సిటీలో నారాయణ.
సర్వేపల్లి లో కాకాని,
ఆత్మకూరులో ఆనం,
ఉదయగిరిలో కాకర్ల సురేష్ ,
కందుకూరులో బుర్రా నామినేషన్ల దాఖలు.

నెల్లూరు, ఏప్రిల్ 22 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):2024 సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో నాలుగో రోజు సోమవారం పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు కోలాహలంగా తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జిల్లావ్యాప్తంగా 30 మంది అభ్యర్థులు 41 సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.నెల్లూరు పార్లమెంటు స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొప్పాల రఘు ఒక సెట్ నామినేషన్ పత్రాలను నెల్లూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హరి నారాయణన్ కు అందజేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ సిపి అభ్యర్థులుగా బుర్రా మధుసూదన్ రావు, తాడికొండ రాంబాబు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధులతకు అందజేశారు. వైయస్సార్సీపి అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు అయింది. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గా పొంగూరు నారాయణ, పొంగూరు రమాదేవి, వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తరపున పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక సెట్టు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్ఆర్సీపీ అభ్యర్థులుగా కాకాని గోవర్ధన్ రెడ్డి, కాకాని పూజిత చెరో రెండు సెట్లను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూల చంద్రశేఖర్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు.ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కాకర్ల సురేష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

# అట్టహాసంగా పాశిం సునీల్ కుమార్ నామినేషన్

**-వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన,బీజేపీ, పార్టీల కార్యకర్తలు అభిమానులు.**
**-పసుపు మయమైన పట్టణ పురవీధులు.**
**-తెలుగు తమ్ముళ్ల కోలాహలం డప్పులు, డీజే, కేరళ వాయిద్యాలతో భారీ ర్యాలీ.**
**-ర్యాలీలో పాశిం వెంట గంగాప్రసాద్, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరి హరిశ్చంద్ర రెడ్డి.**
**-గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతాం, ఫ్లై ఓవర్ ను పూర్తి చేస్తాం, డ్రింకింగ్ వాటర్ కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని నిర్మిస్తాం-పాశిం**

గూడూరు, వాస్తవ తెలంగాణ :తిరుపతి జిల్లా గూడూరులో ఎన్డీయే బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వినాయక స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాశిం తదనంతరం అక్కడ నుండి భారీ ర్యాలీ చేపట్టి.., దుర్భకాలువ,సంగం సినిమా హాల్, హాస్పిటల్ రోడ్డు, టవర్ క్లాక్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం కు చేరుకున్నారు. ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు, బీజేపీ నాయకులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.పాశిం సునీల్ కుమార్ ప్రచారరథం మీద నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటు, ఆప్యాయంగా అందరిని పలకరించుకుంటు ముందుకు సాగారు. ర్యాలీలో ఆయన వెంట ప్రచారరథం మీద తెలుగుదేశం గూడూరు నియోజకవర్గ ఎన్నిక ఇంచార్జ్ కరిముల్లా, గంగాప్రసాద్, నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరి హరిశ్చంద్ర రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంకు చేరుకొన్న పాశిం సునీల్ కుమార్ రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కు



నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని అన్నారు. పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, దానికోసం సమ్మర్ స్టోరేజ్ ప్లాంట్ ని నిర్మిస్తామని, ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే, అభివృద్ధి సంక్షేమం రెండు సమన్వయంగా ప్రజలకు అందించాలంటే.., తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని.., నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని.., దానికోసం ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు ద్వారా మద్దతు తెలపాలని ఆయన కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ కలయికతో ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఐదు మండలల తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బీజేపీ రాష్ట్ర అగ్రి ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గా గాలి ప్రకాష్ నాయుడు



గూడూరు, వాస్తవ తెలంగాణ : రాష్ట్ర కిస్సాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి సహకారంతో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి గాలి ప్రకాష్ నాయుడుకి రాష్ట్ర అగ్రి ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గా సోమవారం సాయంత్రం నియామక పత్రం అందించారు. గతంలో కూడా ప్రకాష్ నాయుడు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గాను, రాష్ట్ర కౌలు రైతుల కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. పార్టీలో క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. దీనిని గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించారు. గాలి ప్రకాష్ నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర స్థాయి పదవీ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా, రాష్ట్ర పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలు కోసం ఎప్పటికప్పుడు రైతుల పక్షాన పోరాడుతానన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# పదో తరగతి ఫలితాలలో ఉదయగిరి కి మొదటి స్థానము

**ఉదయగిరి మండల ప్రథమ స్థానం 583/600**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మండల కేంద్రమైన ఉదయగిరి లో పదో తరగతి పరీక్ష ఫలితాలలో వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల సందర్భంగా ఉదయగిరి మండలం విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ ఉదయగిరి మండలం నుండి మొత్తం 327 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 291 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల ఉత్తీర్ణత శాతం 86.57% సాధించారని ప్రభుత్వ పాఠశాలల నుండి 276 మంది హాజరు కాగా 243 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 85.71% సాధించారని సాధించారని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి విద్యార్థులైన షేక్ సానియా 583/600 మార్కులతో మండల ప్రథమ స్థానం, ఎన్ జ్యోస్తిక 579/600 ద్వితీయ స్థానం, ఎన్ శ్రావ్య 573/600 తృతీయ స్థానం సాధించారని అంతేగాక జిల్లా ఉన్నత పాఠశాల కృష్ణంపల్లి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని తెలియజేస్తూ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.



# చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయండి

**ద్విచక్ర వాహనాలను కూడా తనిఖీ చేయాలి**



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్**

నెల్లూరు, ఏప్రిల్ 22 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టి అక్రమంగా రవాణా అవుతున్న వాటిని సీజ్ చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వివిధ వస్తువుల పంపిణీ పై దృష్టి పెట్టాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను,బస్సులను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ చేయాలని సూచించారు. ఏ చెక్ పోస్ట్ వద్ద వాహనం తనిఖీ చేయకుండా వదల వద్దన్నారు. రిటర్నింగ్ అధికారులు, డీఎస్పీలు ఎక్సయిజ్ ,పోలీస్ , %+లు% అధికారులు సీజర్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరు బిసి జిహెచ్ విద్యార్థినికి 586 మార్కులు..



నెల్లూరు, ఏప్రిల్ 22,(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థిని షేక్ హలీమా సదియా పదో తరగతిలో 586 మార్కులు సాధించి జిల్లాలోని బిసి వసతి గృహాలు వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచినట్టు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై వెంకటయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో జిల్లాలో 63 బీసీ సంక్షేమ వసతి గృహాలు ఉండగా ఇందులో 54 వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులు మొత్తం 631 మంది విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు హాజరుకాగా 547 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 84.86 శాతం ఫలితాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. 17 వసతి గృహాలు వందశాతం ఫలితాలు సాధించాయని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాల్లో ఆత్మకూరు బీసీ బాలికల వసతి గృహ విద్యార్థిని 586 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన హలీమా సదియా ను ఈ సందర్భంగా డి.బి.సి.డబ్ల్యూ.ఓ. వై.వెంకటయ్య అభినందించారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విశేషంగా కృషి చేసిన సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, వసతి గృహ సిబ్బంది లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028